మన
# చౌరాస్తా
The Complete News way

సంపుటి : 02 | సంచిక : 149 | ఆదివారం, 19 అక్టోబర్ 2025 | పేజీలు : 4




# బంద్ సక్సెస్

- స్వచ్ఛంగా పాల్గొన్న వర్తక, వ్యాపార వర్గాలు
- రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీలు

2లో



రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ శనివారం జనగామ జిల్లా వ్యాప్తంగా సక్సెస్ అయ్యింది. జిల్లాలోని జనగామ, రఘునాథపల్లి, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, జఫర్గడ్, స్టేషన్‌ఘన్‌పూర్‌తో పాటు అన్ని మండలాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించారు. కిరాణం షాపులు, వర్తక, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించి సంఘీభావం తెలిపారు.

- మన చౌరాస్తా, నెట్ వర్క్

---

# మెరుగైన సేవలు అందించాలి

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :** కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి సూచించారు. జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్ లో 10 ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగా నిర్మించే భవనం లో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కక్షిదారులు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బంద్ సక్సెస్






















# టెన్నిస్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తా..

- డీవై ఎస్ఓ అశోక్ కుమార్
- ఘనంగా టెన్నిస్ పోటీలు
- విజేతలు నాగయ్య, శ్రీధర్
- రడం శ్రీనివాస్, సాత్విక్ జోడికి రెండో స్థానం




**హనుమకొండ, మన చౌరాస్తా :** హనుమకొండలో టెన్నిస్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తానని హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధికారి(డి వై ఎస్ ఓ) గుగులోతు అశోక్ కుమార్, హనుమకొండ ఏసీపీ నర్సింహ రావు అన్నారు. శనివారం హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ గ్రౌండ్ లో ఇన్విటేషన్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ జేఎన్ఎస్ స్టేడియంలోని టెన్నిస్ కోర్టులో ఫ్లడ్ లైట్లు,క్లకోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హనుమకొండలో విస్తరిస్తున్న టెన్నిస్ క్రీడకు కావలసిన మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఘనంగా టెన్నిస్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నల్లా సురేందర్ రెడ్డి ఈరోజు పోటీలకు పూర్తిగా సహాయం అందించడం అభినందనీయం అన్నారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక క్రీడాకారులను వెలుగులో తీసుకొచ్చేందుకు హనుమకొండలో ప్రతినెల ఒక టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహిస్తామని తెలిపారు. హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ పాట్రన్ కే. రవిచంద్ర మాట్లాడుతూ హనుమకొండ టెన్నిస్ కోర్టులో మౌలిక వస్తువులకు ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ పోటీలో ప్రథమ బహుమతి నాగయ్య(ఏసీపీ), శ్రీధర్ (ఆర్ ఐ) జోడి ప్రథమ స్థానంలో నిలవగా, రడం శ్రీనివాస్, తిప్పాని సాత్విక్ జంట ద్వితీయ స్థానంలో నిలిచారు. హనుమకొండ టెన్నిస్ కోశాధికారి సిరికొండ సుదర్శన్, ఉపాధ్యక్షులు వెంకట్ నారాయణ, మల్లారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల వెంకట్, వినీల్, శివ రాజ్ పాల్గొన్నారు.

# అ'పూర్వ' సమ్మేళనం



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం నాడు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వంచారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాల జీవితాన్ని గుర్తు చేసుకుంటూ, 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్న ఆనందాన్ని పంచుకున్నారు. ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకుంటూ ఆట పాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. పాఠశాల రోజుల్లో బోధించిన గురువులు తిరుపతయ్య, సోమలింగం, నరసయ్య, అజయ్, ఎల్లయ్య, చంద్రమౌళి, రమేష్, మొగిలి మరియు అటెండర్ పోచయ్య లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. చదువు చెప్పిన ఆ గురువులను మళ్లీ చూసిన సంతోషాన్ని విద్యార్థులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు సిద్ధమల్ల అశోక్, కోమాకుల శ్రీనివాస్ తదితరులు సమర్థంగా నిర్వహించారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




కొమురవెల్లి, మన చౌరాస్తా : కొమురవెల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిజెపి బీసీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసే క్రమంలో కొమురవెల్లి ఎస్సై పోలీసుల మధ్య వాగ్వివాదం జరిగినది ,ఈ నిరసన అనంతరం సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ బీసీల పట్ల బిజెపి రాష్ట్రంలో బందుకు మద్దతులిస్తూ తప్పుడు సంకేతాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న బిజెపికి రాష్ట్రంలో విద్యావంతులు మేధావులు లాయర్స్ ఇతర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను పరిశీలించి ప్రజలను చైతన్యం చేసి భవిష్యత్తులో బిజెపికి గుణపాఠం చెప్తారని వారు అన్నారు కానీ ఈ కేంద్ర ప్రభుత్వం కి రెండు నాలుకల ధోరణి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ కల్పించాలని బందులో పాల్గొని మభ్యపెడుతూ ప్రజలకు మోసం చేస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇక్కడ గవర్నర్ ఆమోదం అక్కడ పార్లమెంట్ ఆమోదం పొందే విధంగా చట్టబద్ధత కల్పించే విధంగా తొమ్మిదో షెడ్యూల్లో చేర్చే విధంగా చేయాల్సింది పోయి ప్రజలను మోసం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కూల మత పంచాయతీలు పెడుతూ తప్పుడు పద్ధతిలో రాష్ట్ర బిజెపి పార్టీ బీసీలకు అనుకూలంగా ప్రెస్ మీట్ లు పెడుతూ తప్పుడు సంకేతాలు ఇస్తున్న బిజెపి పై మండల గ్రామాల ప్రజలు పరిశీలిస్తారని ఆలోచిస్తారని వారు అన్నారు ఇదే క్రమంలో బీసీల పట్ల బిజెపి విధానం ఏందో చెప్పకుండా ఇదే పద్ధతిలో ఉంటే కనుక గ్రామాలనుండి రాష్ట్రం వరకు ఉండే మేధావులు చదువుకున్న విద్యావంతులు బిజెపి పై పోరాటాలు ప్రారంభమైతాయని వారు అన్నారు ఇదే కాకుండా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను చైతన్యం చేసి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన పరిస్థితి వస్తదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తేలు ఇస్తారీ పుల్లంపల్లి సాయిలు బక్కెల్లి బాలకిషన్ దాసరి బాలస్వామి దాసరిచక్రపాణి గ్రామాల సార్ల యాదయ్య నరసింహులు కార్యదర్శులు కానుగుల రాజు సున్నం యాదగిరి కర్రోల్ల ఎల్లయ్య ఆరుట్లరవీందర్ తాడూరి నరేష్ కర్రోళ్ల లెనిన్ రాజ్ దాసరి మహేష్ తాడూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లిలో బంద్ సంపూర్ణ

**కొమురవెల్లి, మన చౌరస్తా :** 42శాతం బీసీల రిజర్వేషన్ బిల్లుపై బిజెపి, బిఆర్ఎస్ దోబూచులాట ఆడుతున్నాయని బిల్లును ఆమోదించకుండా గవర్నర్ కాలయాపన చేస్తుంటే మరోవైపు పట్టించుకోవాల్సిన బిజెపి బాధ్యత లేకుండా సన్నాసుల్లా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ విరుచుకుపడ్డారు. తెలంగాణ బిసి బంద్ పురస్కరించుకొని కొమురవెల్లి మండల కేంద్రంలో భారీ ర్యాలీతో సిపిఐ, బీసీ జేఏసీ, కాంగ్రెస్ పార్టీ తదితరుశ్రేణులతో కలిసి వ్యాపార సంస్థలు తెరవకుండా స్వతహాగా బంద్ పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లను భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తుందని బీసీలు బిజెపికి స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మరోవైపు అసెంబ్లీలో 42% రిజర్వేషన్లకు ఏకగ్రీవ తీర్మానం చేసి బిల్లు ఆమోదింపజేస్తే గవర్నర్ అట్టి బిల్లును పెండింగ్లో పెట్టారని కనీసం వాటిని వెనక్కి ఇవ్వకుండా దానిపై తప్పువొప్పులు ఉంటే చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. గవర్నర్ కు బిల్లు పంపి మూడు నెలలు దాటిన పట్టించుకోకుండా ఉండడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. గవర్నర్ కు తెలుగు రాదని ఇంగ్లీషులో బిల్లు ప్రజలను పంపించి ఉంటారని మరి ఇంగ్లీష్ కూడా రాదా అని రాజు ఎద్దేవా చేశారు. బీసీ బిల్లు పై బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. బీసీ బిల్లు ఆమోదం తెలిపేందుకు బిజెపి గట్టిగా ప్రయత్నం చేయాలని లేకపోతే ప్రజల ముందు దోషిగా నిలబడతారని హెచ్చరించారు. మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బిజెపి పాలనను తీవ్రంగా దుయ్యబట్టారు. బిజెపి ద్వంద వైఖరి అవలంబిస్తుందని అన్నారు. మండల బీసీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని వర్గాలు ముక్తకంఠంతో మరోసారి తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా బీసీ బందును జయప్రదం చేయడం మంచి పరిణామం అన్నారు. కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల కోసం కట్టుబడి ఉందని అన్నారు. బీసీ జేఏసీ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ బంద్‌లో పాల్గొనాలని కాంగ్రెస్ నేతలకు జనగామ డిసిసి అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు బంద్‌లో కాయిత శ్రీనాథ్ రెడ్డి, లింగంపల్లి కనకరాజు,కొయ్యడ శ్రీనివాస్, చెరుకు రమణా రెడ్డి, బొచ్చు ఎల్లయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, ఏర్పుల రాజు, జంగని రవి, PACS డైరెక్టర్ బత్తిని నర్సింహులు,సార్ల లింగం, సనాది భాస్కర్, పంజాల మల్లేష్, ఏర్పుల కృష్ణ, దేవరాయ రాజలింగం, బుడిగే బిక్షపతి, స్వాములపల్లి రమేష్, మల్లం బాలయ్య, కుడిక్యాల బాల్మోహన్, బురుగు సత్తయ్య, జనగామ శ్రీకాంత్, తురాయి నవీన్, వంగలి నర్సింహులు, పబ్బోజు రాములు చారి, ఉప్పల వంశీకృష్ణ, ముత్యం ఆంజనేయులు, మేడికుంట శ్రీనివాస్, కొయ్యడ ప్రశాంత్, దువ్వల శ్రీనివాస్,మల్లం శ్రీనివాస్, ఎనిశెట్టి కిరణ్, చింతల పర్శారాములు, దండు నరసింహులు, దండు రమేష్, చింతల రమేష్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# చేర్యాలలో బీసీ బంద్ సక్సెస్



చేర్యాల, మన చౌరాస్తా : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుతో చేర్యాల బంద్ విజయవంతం అయింది. ఈ బందుకు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, బీసీ సంఘాలు, దళిత సంఘాలు సైతం మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీఓతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రంమేనని, ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎనమిది మంది బిజెపి ఎంపీలు ,ఇద్దరు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించిన ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీసీలకు రావాల్సిన హక్కులన్నిటిని కేంద్రం ప్రభుత్వం కాలరాస్తుందని ధ్వజమెత్తారు. బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి



ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నము చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకువెళ్లి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాలని తెలిపారు. బీసీ బిల్లు ఆమోదించేంతవరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం, బీసీ సంఘాల నాయకులు బొమ్మగోని అంజయ్య గౌడ్, మంజె మల్లేశం, అందె అశోక్, ఆనంతుల మల్లేశం, బూరుగు సురేష్ గౌడ్, అడెపు చంద్రయ్య, దాసరి శ్రీకాంత్,అందె బీరయ్య, అందే నాని బాబు, చెట్కూరి కమలాకర్,మేక మల్లేశం,బోయినీ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, , శివగారి అంజయ్య, జక్కుల తిరుపతి, వడ్లకొండ సంజీవులు, శెవల్ల రాజయ్య,అంబటి అంజయ్య, అడెపు నరేందర్, కోల సాయిలు గౌడ్, నంగి కనకయ్య, ఎండి జహూరద్దీన్, చింతల మల్లేశం, సనవాల ప్రసాద్, కాశెట్టి పాండు, సుందరగిరి భాస్కర్, సుందరగిరి సత్యనారాయణ, జంగిలి యాదగిరి, పోలోజు రమేష్, అంబాల బుచ్చిరాములు, అవుషేర్ల కిషోర్, నంగి మైసయ్య, అరిగే కనకయ్య, గర్నపల్లి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బచ్చనపేట మండలంలో..

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని లక్ష్యంతో చేపట్టిన రాష్ట్ర బీసీ బంద్ శనివారం బచ్చన్నపేట మండలంలో విజయవంతమైంది. కాంగ్రెస్ బీ ఆర్ఎస్, బిజెపి, సిపిఐలతో పాటు పార్టీలు బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇచ్చాయి. ఈ సందర్భంగా వ్యాపార వాణిజ్య సంస్థలు, హోటల్లు స్వచ్ఛందంగా మూసి ఉంచారు. ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు ఆయా పార్టీల నేతలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నల్లగోని బాలకిషన్ గౌడ్, జంగేటి విద్యానాథ్, ముసిని రాజు గౌడ్, ఎండి మసూద్, గుర్రపు బాలరాజు, వడ్డేపల్లి మల్లారెడ్డి, కొండి వెంకటరెడ్డి, బొమ్మన ఆంజనేయులు గౌడ్, కైసర్, అల్వాల ఎల్లయ్య, నర్సింగారావు, దిద్దిగ రమేష్, జ్యోతి భాస్కర్, కర్ణాకర్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, ప్రతాపరెడ్డి, రమేష్, రామకృష్ణ, మోహన్ రెడ్డి, అజీం, హరీష్, చెరుకూరు శ్రీనివాస్, ఆగయ్య, వేణుగోపాల్, దూడల కనకయ్య, జావీద్, సిద్ధులు, రాజు, రాజయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.





## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం స్థానికులు తెలిపిన కథనం రేణిగుంట్ల మొగిలి పెద్ద కుమారుడు రేణిగుంట్ల మధుకర్ (36) మేస్త్రి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు . అనారోగ్య సమస్యలు, ఆర్థిక లావాదేవీల ఇబ్బందులు కారణంగా ఈ నెల 5వ తేదీన గడ్డి మందు తాగడంతో వరంగల్లోని ఎంజిఎం చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతూ శనివారం నాడు మధుకర్ మృతి చెందాడు. ఈ ఘటనపై తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఓట్లు మావే.. సీట్లు మావే
# రాజ్యాధికారం మాదే!

**భీమదేవరపల్లి మండలంలో బీసీ రాజకీయ జేఏసీ ఏర్పాటుకు పిలుపు**

**భీమదేవరపల్లి, మన చౌరస్తా:** భీమదేవరపల్లి మండలంలో బీసీల రాజకీయ శక్తిని ఏకతా పతాక కిందకు తెచ్చే ప్రయత్నాలు వేగం పందుకున్నాయి. మండల బీసీ రాజకీయ జేఏసీ కమిటీ ఏర్పాటు నిర్ణయం తీసుకోవాలని మండలంలోని అన్ని పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులను బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎదులాపురం తిరుపతి కోరారు.మండలంలోని అన్ని పార్టీలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార సంఘాలు ఈ సమావేశానికి హాజరై బీసీలకు రాజ్యాంగబద్ధంగా రావలసిన రాజ్యాధికార వాటా, ఆత్మగౌరవం సాధించడానికి ఐక్యమత్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో తరతరాలుగా బీసీ రాజ్యాధికారాన్ని కోల్పోయిన పరిస్థితులను మార్చాల్సిన సమయం వచ్చిందని, ప్రతి వర్గం చైతన్యవంతంగా స్పందించాలన్నారు. మండలంలోని బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు పెద్దఎత్తున పాల్గొని బలమైన బీసీ కమిటీని రూపొందించాలని ఆయన కోరారు.ఈ కమిటీ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పని చేస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయనుందని తెలిపారు.




## కేజీబీవీ ఉపాధ్యాయుల
# సమస్యలను పరిష్కరించాలి

- **పీఆర్సీని ప్రకటించి అమలుచేయాలి**
- **డీటీఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే చెల్లించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి షరీఫ్, ఇప్ప రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా కమిటి సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం డి షరీఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ రిటైరైన ఉపాధ్యాయులకు బకాయిపడ్డ రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించడంలో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించకపోవడంతో పెన్షనర్లు ఆర్థిక ఇబ్బందులకు గురై మానసికంగా కృంగిపోయి అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగ జే ఏ సి నాయకత్వానికి చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిల చెల్లింపుల కొరకు నెలనెల 700 కోట్ల నిధులను విడుదల చేయాలన్నారు. పెండింగ్లో నున్న 5 డి ఏ లను విడుదల చేయడమే కాకుండా పి ఆర్ సి ని ప్రకటించి అమలు చేయాలన్నారు. కేజీబీవీ పాఠశాలల్లో తక్కువ వేతనంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఇతర ఉద్యోగులతో సమానంగా సెలవులు మంజూరు చేయడమే కాకుండా వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి కేజీబీవీ పాఠశాలలో కేర్ టేకర్ ని నియమించాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపక జ్వాల సంపాదక వర్గ సభ్యురాలు జి కళావతి, జిల్లా కమిటీ సభ్యులు చొక్కయ్య శ్రీనివాసులు, దూడయ్య, యాదయ్య శివరాం పాల్గొన్నారు.

## ‘బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీ’

**తొర్రూరు, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. పట్టణంలోని దుకాణ సముదాయాలు బంద్ చేయించి డిపో ఎదుట నిరసన తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో బైక్ ర్యాలీ చేపట్టి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లతో కలిసి సోమేశ్వరరావు మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ప్రతిపాదన వచ్చినా పార్లమెంట్ లో చట్టం చేయకుండా మోదీ ప్రభుత్వం అడ్డుపడుతోందన్నారు.